తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జనవరి 3, 2026 | సంపుటి-3 సంచిక-19 పేజీలు-8
The Largest Readers Local Digital Daily

## రెండు పాఠశాలల్లో
# జిల్లా విద్యాశాఖ తనిఖీలు


**పటాన్ చెరు / రామ చంద్ర పురం, జనవరి 2 (సిరి న్యూస్):** జిల్లాస్థాయి తనిఖీ బృందం నోడల్ అధికారి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీమ్ సభ్యులు జ్యోతి (డీఆర్పీ) సభ్యురాలు లక్ష్మి, రామ చంద్రపురం మండల పరిధిలోని మయూరినగర్, ఎల్ఐజీ ప్రాథమిక పాఠశాలల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రశ్నాపత్రాలు ఎఫ్ఎల్ఎన్, సీసీఈ, పేరెంట్స్ మీటింగ్, మధ్యాహ్నం భోజన రికార్డులు, తరగతి ఉపాధ్యాయుల పరిశీలన, టీల్ఎంలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.

8



# మంచుతో ముప్పు

## పెరుగుతున్న చలి గాలులు



రాత్రి వేళల్లో రోడ్డును చూడగలిగే స్థితిలో వేగంతోనే వాహనాన్ని నడపాలి. వాహనం నడిపేటప్పుడు ఇతరులకు స్పష్టంగా కనిపించేలా లైట్లు ఆన్‌చేసి ఉంచాలి. ఇతర వాహనాలు గమనించేలా త్రికోణాకృతి లైట్లను వినియోగించుకోవాలి. లోబీమ్ ఫాగ్ లైట్లు ఉండేలా చూసుకోవాలి.జాతీయ రహదారులు, శివారు రహదారులపై వాహనాల మధ్య కచ్చితమైన దూరం పాటించాలి. ముందు వెళ్లే వాహనాలకు ఓవర్‌టేక్ చేయకూడదు. విండ్ స్క్రీన్, సైడ్ అద్దాలపై మంచుపొరను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. రోడ్డు స్పష్టంగా కనిపించకపోతే సురక్షితమైన స్థలంలో వాహనాన్ని నిలిపివేయాలి. ఇది ఇతర వాహనాలకు కనిపించేలా ఉంచాలి.వాహనం నడుపుతూ తినడం, తాగడం, పొగ తాగడం చేయరాదు. డ్రైవింగ్‌పైనే ఎక్కువగా దృష్టిపెట్టాలి. రాత్రి సమయాల్లో, తెల్లవారుజామున వాహనాలు నడిపే డ్రైవర్లు నిద్రమత్తులో ఉండరాదు. టోల్‌ప్లాజాల వద్ద అనౌన్స్‌మెంట్ ద్వారా జారీచేసే సూచనలు పాటించాలి.ఆకస్మికంగా మలుపులు తిరగడం, రోడ్డు మధ్యలో వాహనం నిలపడం వంటివి నియంత్రించుకోవాలి. వాహనం నిలపడానికి ముందుగా బ్లింకర్లను వినియోగించాలి..

మెదక్, సిరిన్యూస్:

2

- జిల్లాను కమ్మేస్తున్న పొగమంచు
- వాహనదారులు జాగ్రత్తలు తప్పనిసరి
- పడిపోతున్న పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు
- ఉదయం 10 గంటలు దాటినా తగ్గని చలి తీవ్రత
- శ్వాసకోశ వ్యాధుల బారిన జనం
- పంటలపై కూడా ప్రభావం
- జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు

## చెరువు కబ్జాపై అధికారుల
# హెచ్చరికలు బేఖాతార్

- యజమానులపై చర్యల కోసం అధికారులకు వినతి
- మరోసారి పరిశ్రమ ముందు గ్రామస్తులు ఆందోళన



3

# ఏసీబీ చేతికి చిక్కిన అవినీతి అధికారి

**అమీన్ పూర్, జనవరి 2, (సిరిన్యూస్)**: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సబ్ఇన్‌స్పెక్టర్ ఎం. రమేష్ 20 వేలు లంచం తీసుకుంటుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



8

# విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న సర్కార్

- గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించాయి
- మెదక్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు
- నాణ్యత గల టీచర్లను లను తయారు చేయాలి
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

5

